

## మంత్రిని కలిసిన వరంగల్ వాయిస్ ఎడిటర్

దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖను బుధవారం హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి చాంబర్ లో వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

–వరంగల్ వాయిస్, వరంగల్


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 192 బుధవారం | 31 జనవరి 2024 | పేజీలు : 10 | వెల రూ. 5


ఖిలాలో ఇష్టారాజ్యం
పార్ట్-2

వివరాలు 2లో..



# మట్టి కోటను.. మింగేస్తున్నారు



- కోట చుట్టూ అక్రమ నిర్మాణాలు
- భవంతులుగా రూపాంతరం చెందుతున్న గుడిసెలు
- మాయమవుతున్న కాకతీయుల కాలం నాటి కుంటలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పురావస్తు శాఖ
- కలిసొస్తున్న బల్దియా అధికారుల ఉదాసీనత
- యునెస్కో గుర్తింపునకు దూరమవుతున్న ఖిలా వరంగల్

తెలంగాణలో గోల్కొండ కోట తర్వాత అంతటి ప్రఖ్యాతి గడించింది ఓరుగల్లు కోట. వరంగల్ మహా నగరం విస్తరించడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో కాకతీయ రాజులు వారి రక్షణ కోసం మట్టికోట, రాతికోట చుట్టూ ఏర్పాటు చేసుకున్న తటాకాలు ప్లాట్లుగా మారాయి. అపేవారు లేకపోవడంతో వందల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన బల్దియా అధికారుల ఉదాసీనత సైతం అక్రమార్కులకు కలిసొచ్చింది. నిరుపేదలమంటూనే పెద్ద పెద్ద భవనాలను నిర్మించారు. వీటిని అడ్డుకోవాల్సిన పురావస్తు శాఖ అధికారులు నోటీసులిచ్చి వదిలేయడంతో కబ్జా కోరులకు అడ్డూ, అదుపూ లేకుండా పోయింది. అయితే కాకతీయ రాజులు నిర్మించిన ఈ కోట యునెస్కో గుర్తింపు పొందేందుకు అన్ని అర్హతలున్నా అక్రమ నిర్మాణాలతో వారసత్వ హెూదాకు దూరమవుతోంది. ఇప్పటికైనా బల్దియా, పురావస్తు శాఖ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి పౌరుషానికి మారుపేరుగా నిలిచిన కాకతీయ రాజుల వీరత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- వరంగల్ వాయిస్, వరంగల్



10లో..

## జర్నలిస్టులకు ఇబ్బందులుండవ్

వారికి పోలీస్ శాఖ సహకరిస్తుంది

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



10లో

## నో స్నాక్స్..

- స్పెషల్ క్లాస్ స్టూడెంట్స్‌కు అందని అల్పాహారం
- నీరసిస్తున్న విద్యార్థులు
- దాతల సహాయం కోసం ఎదురుచూపులు



- కోట చుట్టూ అక్రమ నిర్మాణాలు
- భవంతులుగా రూపాంతరం చెందుతున్న గుడిసెలు
- మాయమవుతున్న కాకతీయుల కాలం నాటి కుంటలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పురావస్తు శాఖ
- కలిసొస్తున్న బల్దియా అధికారుల ఉదాసీనత
- యునెస్కో గుర్తింపునకు దూరమవుతున్న ఖిలా వరంగల్

# మట్టి కోటను.. మింగేస్తున్నరు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణలో గోల్కొండ కోట తర్వాత అంతటి ప్రఖ్యాతి గడించింది ఓరుగల్లు కోట. ఈ కోటలోనే కాకతీయ రాజులు తమ నివాసాలను ఏర్పాటు చేసుకొని రాజ్య పాలన సాగించేవారు. వారి రక్షణకోసం 20 అడుగల ఎత్తులో నాలుగు కిలో మీటర్ల విస్తీర్ణంతో గ్రానైట్ రాళ్లతో రాతి కోట, దాని ఆవల 150 అడుగుల వెడల్పు, 40 అడుగుల ఎత్తులో ఎనిమిది కిలో మీటర్ల విస్తీర్ణంలో మట్టి కోటను నిర్మించారు. మట్టి కోటకు ముందు, వెనుక 18 అడుగుల లోతు కలిగిన తటాకాలను ఏర్పాటు చేసి అందులో మొసళ్లు, విష సర్పాలను వదిలినట్లు చరిత్ర కారులు చెబుతున్నారు. అయితే వరంగల్ మహా నగరం విస్తరించడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో అక్రమార్కులు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చారు. తటాకాలను మాయం చేశారు. మట్టి, రాతి కోట చుట్టూ అక్రమ నిర్మాణాలకు తెరలేపారు. బల్దియా అధికారులు సైతం ఉదాసీనత ప్రదర్శించడంతో వారి అక్రమాలకు అడ్డూ, అదుపూ లేకుండా పోయింది.

### నగర ముంపుకూ ఇదే కారణం..

చిన్నపాటి వర్షానికే నగరంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరడానికి కారణాలను విశ్లేషకులు గుర్తించారు. గతంలో ఖిలావరంగల్ కోట చుట్టూ రక్షణ కవచంగా నీటితో కూడిన అగర్త ఉండేది. వర్షం పడగానే తొలుత ఈ అగర్త నిండేది. మిగిలిన వరద నీరు గొలుసుకట్టు విధానంలో మిల్స్‌కాలనీ మీదుగా కరీమాబాద్ ప్రాంతంలోని కాశికుంట, సాకరాశికుంటలోకి చేరుకునేది. సాకరాశికుంట నుంచి నీరు బొందివాగు నాలా ద్వారా భద్రకాళి చెరువులోకి ప్రవేశించేది. నగర విస్తరణతో క్రమేణా కోట చుట్టూ ఉన్న అగర్త స్థలం, కాశికుంట, సాకరాశికుంట స్థలాల్లో మైసయ్యనగర్, గిరిప్రసాద్‌నగర్, ఏసిరెడ్డినగర్, ఎస్ఆర్ఆర్‌తోట, సీఆర్‌నగర్, కాశికుంట, సాకరాశికుంట, లక్ష్మీనగర్ తదితర కాలనీలు వెలిశాయి. సాకరాశికుంట నాలా స్థలం కూడా పలు చోట్ల కబ్జాకు గురి కావడంతో పాటు అక్రమ కట్టడాలు వెలిశాయి. దీంతో వర్షం పడగానే వరద నీరు కాలనీలను ముంచెత్తుతున్నాయి. అగర్త నీరు చేరే అబ్బనికుంట, మంగలికుంట స్థలంలో ప్రస్తుతం అబ్బనికుంట, మంగలికుంట పేరుతో వెలిసిన కాలనిలదీ ఇదే పరిస్థితి.

### అధికారుల ఉదాసీనత..

అపురూన, అద్భుత వాస్తు శిల్ప సంపదను, కనువిందు చేసే కళాకృతులను కలిగిన అలనాటి కాకతీయుల ఖిలా వరంగల్ కట్టడాలు యునెస్కో గుర్తింపు పొందేందుకు అన్ని అర్హతలను కలిగి ఉంది. అయినప్పటికీ పురావస్తు శాఖ, వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారుల ఉదాసీనత ఖిలా వరంగల్ ను యునెస్కో గుర్తింపునకు దూరం చేస్తోంది. అక్రమ నిర్మాణాలను బల్దియా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండగా, పురావస్తు శాఖ అధికారులు నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కళాతోరణాలకు సమీపంలోనే విక్రయ శాలలు, ప్రైవేట్ భవనాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయి. వందల సంఖ్యలో అక్రమంగా నిర్మితమవుతున్న భవనాలు కాకతీయుల కళావైభవానికి మచ్చ తెస్తున్నాయి. రాజులు పోయారు..రాజ్యాలు పోయాయి.. అదే విధంగా వారి గుర్తులుగా మిగిలిన రాజ ప్రసాదాలు, వాస్తు కళ నైపుణ్యాలు, రాచరీవికి నిదర్శనాలు, సాంస్కృతిక చిహ్నాలు, దేవాలయాలు, బావులు, తటాకాలు ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. వీటిని రక్షించాల్సిన పాలకులు భక్షకులకు అండగా నిలువడం ప్రమాదకరంగా మారిందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే కాకతీయుల కళా వైభవం కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని చరిత్రకారులు హెచ్చరిస్తున్నారు.





# మా పోరాటం కార్పొరేట్, మతోన్మాదుల మీదే

**పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం..**

**సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్**







**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కార్మిక, కర్షకుల ప్రయోజనాలను తాకట్టుపెడుతున్న ప్రధాని మోదీని గద్దె దింపేలా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆలిండియా ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాల్లో భాగంగా పబ్లిక్ గార్డెన్ లోని డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య అధ్యక్షతన సభ నిర్వహించారు. ఫిబ్రవరి 1వ నుంచి 3వ తేదీ వరకు ఫాతిమానగర్ బాలవికాసలో సీఐటీయూ ఆలిండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన తపన్ సేన్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదిన్నరేండ్లుగా విద్వేష, మత రాజకీయాలు చేస్తుండడంతో దేశ ప్రజల జీవితాలు సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. కార్మిక కోడ్లను తీసుకువచ్చి యాజమాన్యాలకు కేంద్రం వత్తాసు పలికి కార్మికు హక్కులను అణిచివేసిందన్నారు. మన పోరాటం కార్పొరేట్, మతోన్మాద శక్తుల మీదనేనన్నారు. అన్ని రంగాలను ప్రైవేటీకరిస్తున్న మోదీ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు. మతాన్ని రాజకీయాల్లో మిళితం చేసి బీజేపీ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే జనవరి 22న అయోధ్యలో రామాలయం ప్రారంభించి తనవల్లే రామాలయ నిర్మాణం సాధ్యమైందని ప్రచారం చేసుకుంటూ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని తపన్ సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు.

### బీజేపీని ఓడించకపోతే హక్కులుండవ్..

**బీవీ రాఘవులు, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు**

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించకపోతే దేశంలో హక్కులుండవని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఐటీయూ పూర్వ ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు హెచ్చరించారు. మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి, హక్కులకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రశ్నించే కవులు, మేధావులు, ఉద్యమకారులను జైల్లో పెట్టించారన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా, వరవరరావుల ఆరోగ్యం క్షీనిస్తున్నా జైల్లో వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్మికుల పోరాటాలను అణిచివేసినందుకే బీఆర్ఎస్ ను ప్రజలు ఓడించారన్నారు. 4.30 కోట్ల తెలంగాణ ప్రజల్లో 1.50 కోట్ల మంది కార్మికులున్న విషయాన్ని నాటి సీఎం కేసీఆర్, నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ రావు గుర్తించలేదన్నారు. ఈ సభలో సీఐటీయూ ఆలిండియా కార్యదర్శి విఆర్ సిందు, రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తదితరులు మాట్లాడారు. సీఐటీయూ ఆలిండియా కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, రాగుల రమేష్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గాదె ప్రభాకర్ రెడ్డి, ఎం రజిత, చక్రపాణి, ఎం.చుక్కయ్య, సారంపల్లి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## డీజీపీ రవిగుప్తాను కలిసిన బీఆర్ఎస్ నేతలు

### బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నేతల దాడులపై ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హుజూర్ నగర్, మానకొండూర్, భూపాలపల్లి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల పై దాడులను, జరిగిన హత్యలను బీఆర్ఎస్ నాయకుల బృందం డీజీపీ రవిగుప్తాను బుధవారం కలిసి వారి దృష్టికి తీసుకెళ్లారు. నిన్న మంత్రి కోమటి రెడ్డి సమక్షంలో ఆయన ప్రోద్భలంతో భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు, పోలీసులు జరిపిన దాడిని డీజీపీకి బీఆర్ఎస్ నాయకులు వివరించారు. పోలీసులు పక్షపాతంగా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడాన్ని తక్షణమే అడ్డుకోవాలని డీజీపీని కోరారు. కాంగ్రెస్ నేతలకు వత్తాసు పలకకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించేలా పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. డీజీపీని కలిసిన వారిలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, కోరుకంటి చందర్, భువనగిరి జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, సూర్యాపేట జడ్పీ చైర్ పర్సన్ దీపిక, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఉన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

**వరంగల్ వాయిస్, మడికొండ :** స్థానిక చౌరస్తాలో మడికొండ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా మడికొండ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల రోనాల్డ్ సాంటస్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. ఆ వ్యక్తిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి విద్యాసాగర్ రావు అతడికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని పోలీస్ ఇన్ స్పెక్టర్ వేణు తెలిపారు. ఈ వాహనాల తనిఖీలలో ఎస్సైలు రాజబాబు, దివ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, రఘునాథ్‌పల్లి :** రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అల్లిబెల్లి నర్సయ్య తండ్రి అల్లిబెల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కడియం శ్రీహరి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమను కాపాడేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుల నిరాదరణతో చేనేత రంగం మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. వ్యవసాయం తర్వాత రెండవ ఉపాధి రంగంగా ఉన్న చేనేత పరిశ్రమను రక్షించడంలో కార్మికులను ఆదుకోవడంలో పాలకులు విఫలమైనందున చేనేత కళ అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాల పాలక వర్గాలకు ఎన్నికలు నిర్వహించకుండా సహకార వ్యవస్థ స్ఫూర్తినే దెబ్బ తీసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రంగంపై దృష్టి సారించి వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, రానున్న రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించి చేనేతల సంక్షేమానికి అభివృద్ధికి చేయూతనందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, కేంద్ర బడ్జెట్ లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి చేనేతలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

# విద్యతోనే సమాజంలో గౌరవం

### జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, ఖమ్మం :** ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని సైకాలజిస్ట్, జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్ అన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునస్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని డాక్టర్ అశోక్ పరికిపండ్ల కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని రిక్కా బజార్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి.శాంత అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కోసం పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ ల సంఘం సహకారంతో నిర్వహిస్తున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ప్రధాన వక్త డాక్టర్ డేవిడ్ వి.ఎలియా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలు ఏర్పాటు, చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం యూనియన్ నాయకులు కట్టా శేఖర్, ఉపాధ్యాయ బృందం రజబలి, సుధాకర్, లాలయ్య, ఉమాదేవి, సుజాత, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, షరీఫ్ లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చంటి ముదిరాజ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు చంటి ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అన్ని రంగాల్లో విద్యారంగం వెనుకబడి ఉందని, ఈ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గతంలోనే నిర్ణయం తీసుకున్నా నిర్ణయాలలో కొన్ని సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగులో ఉన్నాయని ప్రధానంగా రాష్ట్రంలో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాల వసతి గృహాలకు మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ఎస్టీ డిపార్ట్మెంట్ కళాశాల వసతి గృహాలకు జూన్ నుండి ఎస్సీ డిపార్ట్మెంట్ లో సెప్టెంబర్ నుండి మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలకు ఇప్పటికీ ఇవ్వలేదని 2018 నాటి ధరలకనుగుణంగా ఇంకా పాత మెనూ అమలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అన్ని జిల్లాలలో ప్రభుత్వ యూనివర్సిటీ, లా కాలేజి, ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేయాలని చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## మేడారం జాతరకు భారీ బందోబస్తు

### ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిరంతర గస్తీ

### జిల్లా ఎస్పీ డా.శబరిష్



**వరంగల్ వాయిస్, ములుగు :** వనదేవతల దర్శన నిమిత్తం లక్షలాది మంది భక్తులు మేడారానికి తరలి రాగా పస్రా జంక్షన్ నుంచి మేడారం వరకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా 500మంది సిబ్బందిచే పక్కా ప్రణాళికతో బందోబస్తు నిర్వహించడంతో పాటు జిల్లా ఎస్పీ డా.శబరిష్ చర్యలు చేపట్టారు. బందోబస్త్ లో భాగంగా ఎస్పీ 25 రూట్ మొబైల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి రహదారి ఆద్యంతం నిరంతర గస్తీ నిర్వహించడం జరిగింది. ఈ గస్తీలో ఎస్పీ స్వయంగా పాల్గొని రోడ్డుకు ఇరు వైపులా వాహనాలు ఉండకుండా గస్తీ నిర్వహించారు. అలాగే ప్రధాన కూడళ్ల దగ్గర వాహనాలు స్తంభించకుండా సీఐ స్థాయి అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం జాతరలో గల పార్కింగ్ స్థలాలను పరిశీలించి వాహనాల రద్దీకి అనుగుణంగా వివిధ పార్కింగ్ స్థలాలకు వాహనాలను మళ్లించారు.

# ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి 34మంది లబ్ధిదారులకు 34లక్షల 39వేల 44 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఒక వరమని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్న పేద ఇంటి ఆడపడుచుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను చెల్లించడం జరుగుతున్నదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ఆరు నూరైనా అమలు చేసి తీరుతామని, ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు విజయవంతంగా సుపరిపాలన అందించి ప్రజల మన్ననలను పొందుతుందని అన్నారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఏడింటి ఆడపడుచులకు లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని, ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలిపారు. త్వరలోనే కొత్తగా పెళ్లైనవారు లక్ష రూపాయలతో పాటు 10గ్రాముల బంగారం అదనంగా పొందవచ్చని అన్నారు. రాష్ట్రంలో గత నెలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి సమస్య దరఖాస్తుల ద్వారా తీసుకోవడం జరిగిందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చెందుతుందని, ఎవరూ ఎలాంటి అపోహల గురికావద్దన్నారు. ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దరఖాస్తు చేయనివారు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందవచ్చు అని అన్నారున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందు మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు ఏ స్థాయిలో నిర్మాణాలు ఉన్నాయో వివరాలు సేకరించాలని అధికారులను కోరడం జరిగిందని, వివరాలు ఆధారంగా అర్హత ఉన్న ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

## టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11, 12న ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కనూర్, భీమదేవరపల్లి, వంగర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఉపాధ్యాయులచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అంతరాలు లేని విద్య ప్రభుత్వ బాధ్యత– ప్రజల హక్కు అనే ప్రధాన అంశం ఎజెండాగా ఈ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఫాసిజం బుద్ధి జీవుల పాత్ర, మహిళలు స్థితిగతులు, అసమాన సమాజంలో సమానమైన విద్య, భారత ఆర్థిక రంగాలు పాలకులు విధానాలు తదితరాంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ బుర్ర రమేష్ , చందన చక్రవర్తి, నరసింహారెడ్డి తదితరులు ప్రసంగించనున్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అతిథులుగా రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు హాజరవుతున్నారన్నారు . ఈ ఆవిష్కరణ కార్యక్రమాలలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేంద్రం, బత్తిని శ్రీదేవి, జిల్లా కార్యదర్శి పూదరి రమేష్, భీమదేవరపల్లి మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడు కాలేసి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగు శంకర్ రెడ్,డి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రభావతి, ప్రకాష్ రావు, ప్రభాకర్, స్వరూప, పరమేశ్వర్, శ్రీకాంత్, చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, ఎల్లయ్య, స్టాలిన్ తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యేకు కుందయ్యపల్లి గ్రామస్తుల వినతి



**వరంగల్ వాయిస్, గణపురం :** తమ నివాసాల మధ్య నుంచి ప్రమాదకరమైన 11కేవీ లైన్ ను వేసే ప్రయత్నాలను నిలిపివేయాలని కోరుతూ చెల్పూరు గ్రామ పంచాయతీ పరిధి కుందయ్యపల్లి గ్రామస్తులు కోరారు. ఈ మేరకు మంగళవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును క్యాంపు ఆఫీస్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ సమీపంలో వెంచర్ చేసిన వ్యవసాయ భూమిలో ఉన్న 11కేవీ లైన్ ను తొలగించి తమ నివాసాల మధ్య నుంచి వేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం స్తంభాలను నిలిపేందుకు కాలనీలోని రోడ్డుపై కింద వేశారని తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యుత్ శాఖ డీఈకి ఫోన్ చేసి ప్రజలు ఇబ్బందులకు గురయ్యేలా ఇళ్ల మధ్య నుంచి 11 కేవీ లైన్ వేయొద్దని, వెంటనే ఆ ప్రయత్నాలను ఆపేయాలని ఆదేశించారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ పిల్లలకు చేయూత



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ మున్సిపాలిటీ 2వ వార్డులోని ఎస్సీ కాలనీకి చెందిన బొచ్చు రాజు ఐదు సంవత్సరాల క్రితం మరణించగా, ఇటీవల వారి భార్య బొచ్చు స్వప్న అనారోగ్యంతో మరణించగా వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రావణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు, జనరల్ సెక్రటరీ పబ్బ శ్రీనివాస్, ఓబీసీ చైర్మన్ ఆలేటి రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, 08వ వార్డు అధ్యక్షుడు లడే శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాసాని సుమన్ ఆర్థిక సాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## మంత్రి కొండా సురేఖను కలిసిన మున్నూరు కాపు నేతలు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం బుధవారం సచివాలయంలో అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పినట్లుగా మున్నూరు కాపులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.మహేందర్ పటేల్ మంత్రిని కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు బాలబాలికలకు వసతి గృహం ఏర్పాటు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరె దశరథం, కొండ దేవయ్య, సంఘం సభ్యులు వనమల ప్రవీణ్, కొండ దేవయ్య తదితరులున్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 32వ డివిజన్‌లోని గాయత్రి నగర్ లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మలేరియా, డెంగీ, మధుమేహం, అతిసారా, అధిక రక్తపోటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ పల్లం పద్మా రవి ప్రారంభించారు. స్థానిక నాయకులు, రమేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కోట్ల రూపాయలతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారులు, రైల్వే థర్డ్ లైన్, దేవాదుల ఎత్తిపోతల పథకం, సీతారామ ఎత్తిపోతల పథకం, ఎస్సారెస్పీ రెండవ స్టేజ్ పనులు ప్రగతిని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 163జి వరంగల్ నుండి ఖమ్మం వరకు, 365'ఏ కురవి నుంచి ఖమ్మం వరకు, 930పి తొర్రూరు నుంచి బయ్యారం నెహ్రూ నగర్ వరకు చేపడుతున్న జాతీయ రహదారుల పనులు, రైల్వే థర్డ్ లైన్ కోసం భూ సేకరణ, నష్టపరిహారం, కురవి, గార్ల మండలాల ఆర్ఓబీ పనులు, నీటిపారుదల శాఖ ద్వారా పెద్ద వంగర మండలం పోచంపల్లి లో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు, 14వ ప్యాకేజీ కింద చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఎస్సారెస్పీ సెకండ్ స్టేజి పనులలో భూసేకరణ పూర్తి చేసి నష్టపరిహారం త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, జాతీయ రహదారులు అధికారి యుగంధర్, నీటిపారుదల శాఖ అధికారి వెంకన్న, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యులకు గుర్తింపు కార్డులను బుదవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన వరంగల్ నగర్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా మోస్ట్ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ న్యూస్ సీఈవో వేముల సదానందం నేత గుర్తింపు కార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ లు పాల్గొన్నారు.

## మేడారంలో మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** మేడారంలోని సమ్మక్క – సారక్క జాతర సందర్భంగా బుధవారం పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలాని కోరుకోవడం జరిగిందని తెలిపారు.

## గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో బుధవారంతో5 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ కిన్నెర మని,వార్డు సభ్యుల పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి పాల్గొని పాలకవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అప్పం చేరాలు, బీఆర్ఎస్ నాయకులు వేణు, మల్లారెడ్డి, సతీష్, శరత్, కిషన్, శ్రీధర్, శ్రీనివాస్, రేవంత్, ప్రశాంత్, రమేష్, శ్రీకాంత్, అఖిల్, లడ్డు పాల్గొన్నారు.

## ఘనంగా తక్కళ్లపల్లి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు 53వ జన్మదిన వేడుకలు హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాస రావును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో శ్రీనివాస రావు కేక్ కట్ చేశారు. అనంతరం సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీపీఐ పురోభివృద్ధికి శ్రీనివాస రావు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు బుస్సా రవీందర్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, కండె నర్సయ్య, ల్యాదెళ్ల శరత్, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, కొట్టె వెంకటేష్, ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్, దేవా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అనాథశ్రమంలో అన్నదానం..

ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ అధ్వర్యంలో శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా సాయి సేవ అనదాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు, పిల్లలకు భోజనం వడ్డించారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** సింగరేణి థౌసండ్ కోటర్స్ భార్గవ పద్మశాలి పరపతి సంఘం సభ్యులు సీనియర్ జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి సంఘం తరపున ఒక పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భార్గవ పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు మాటేటి శ్రీనివాస్, గౌరవసలహాదారులు భీమనాథుని సత్యనారాయణ, భాగవతం భిక్షపతి, కుసుమ కృష్ణమోహన్, ఉపాధ్యక్షులు మారయ్య, కోశాధికారి షేర్ కుమారస్వామి, సభ్యులు తుల రాజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ కవికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కాకతీయ విశ్వ విద్యాలయం వల్లంపట్ల ఆర్ట్స్ డెవలప్ వేల్ ఫేర్ సంయుక్త నిర్వహణలో వల్లంపట్ల సాహిత్యం-సామాజిక చైతన్యం రెండు రోజుల జాతీయ సాహిత్య సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మరిపెడకు చెందిన కవి, విమర్శకులు పెద్దోజు నరేశ్ కవి, ప్రజా వాగ్గేయకారులు వల్లంపట్ల నాగేశ్వరరావు పల్లె సుద్దులు మీద ప్రసంగించారు. ప్రొఫెసర్ బన్న అయిలయ్య, వల్లంపట్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా పెద్దోజు నరేశ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో ప్రముఖ కవి అంపశయ్య నవీన్, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసరావు, ప్రొఫెసర్ మల్లిఖార్జునరావు, పోట్లపల్లి శ్రీనివాస్, అనిశెట్టి రజిత పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రబాను అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేస్తున్న దారావత్ చంద్రభాను మహబూబాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆ సంఘంరాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దారావత్ చంద్రభాను మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అంబేద్కర్ ఆనాడే ఆలోచించి సమాజంలో గౌరవంగా ఉన్నత స్థానంలో నిలవాలని ఆశించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ,ఎస్టీల ఎదుగుదలకు తన వంతు తోడ్పటును అందిస్తాన్నన్నారు. తమ పట్ల విశ్వాసం ఉంచి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గొంటి రవి, ఉపాధ్యక్షులు కర్నాకర్‌కు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేశ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఐపీఎస్ మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ పీఎస్ తదితర కేసులను సమీక్ష చేశారు. మిస్సింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆధారాలు సేకరించి చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెళకువలను అధికారులకు సూచించారు. పొక్సో కేసులు, రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ఈ కార్యాక్రమం జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చిన్నయ్య, డీఎస్పీలు తీరదలా సత్యనారాయణ, వెంకటేశ్వర బాబు, విజయ్ ప్రతాప్, జిల్లా సీఐలు, ఎస్ఐల తో పాటు స్పెషల్ బ్రాంచ్ సీఐ బాలాజీ వరప్రసాద్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాస్, ఐటీ సెల్ సీఐ నరేందర్, అధికారులు పాల్గొన్నారు.



## దాడి కేసులో నలుగురుకి ఏడాది జైలు

**వరంగల్ వాయిస్, మరిపెడ :** దాడి చేసి గాయ పర్చిన కేసులో తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నలుగురికి ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు మరిపెడ ఎస్సై ఎస్ కె తహెర్ బాబా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామా శివారు ఆముదాల గడ్డ తండా 2016వ సంవత్సరంలో తండాలో చేనులో ఉన్న వేపచెట్టు నరికిన విషయంలో ఆముదాలగడ్డ తండాకు చెందిన మాలోత్ తుల్స్య, మాలోత్ జగన్, మాలోత్ కస్య, మాలోత్ సింగన్న, మాలోత్ శంకర్ లకు గొడవ జరుగగా ఆముదాలగడ్డ గ్రామానికి చెందిన మాలోత్ తుల్స్య 2016లో మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై బాబులాల్ కోర్ట్ లో చార్జ షీట్ దాఖలు చేశారు. కోర్టులో సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్, ఆనంద్ వాదించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత నలుగురికి ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీఐ రాజు, ఎస్ఐ తహేర్ బాబా ను అభినందించారు.

## ఓటును నమోదు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికకై ఆయా జిల్లాల పరిధిలో నవంబర్ 1 2023 నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 6లోపు ఆన్ లైన్ లో గాని, ఆఫ్ లైన్ లో గాని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఇ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఇంటర్ విద్యలోని ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, లైబ్రేరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులు, పెన్షనర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ విధిగా తమ ఓటును నమోదు చేసుకోవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంప్ల నాయక్, ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సాయం

**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈ నెల 21న పెద్దకొడపాక గ్రామంలో 2008పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో బుల్లికొండ మౌనిక భర్త మరణించారనే విషయం తెలియగానే బుధవారం పెద్దకోడపాక గ్రామంలో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతు సహాయంగా అక్షరాల రూ.10500 తనకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు అమ్మ అశోక్, మంద రత్నాకర్, కోగిలహరీష్, కందగట్ల రామ్, బోద్దుల రాజుపాల్గొన్నారు.

## గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. మండలంలోని 31గ్రామాలకు సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో వారి స్థానాల్లో స్పెషల్ ఆఫీసర్లను కేటాయించారు. 16చింతల తండా గ్రామానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ మంజుల, అక్కల్ చెడ గ్రామానికి చెన్నారావుపేట పశు వైద్యాధికారి మంజీలాల్, అమీనాబాద్ గ్రామానికి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ మల్లారెడ్డి, అమృతండాకు మిషన్ మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ సతీష్, బాపునగర్ కు ఏసీడీపీఓ విద్య, బోడ మాణిక్యం తండాకు హార్టికల్చర్ అధికారిని జ్యోతి, భోజేర్వుకు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రవి, చెన్నారావుపేటకు తహసీల్దార్ ఫణికుమార్, చెరుకొమ్ము తండాకు ఎస్సారెస్పీ ఏఈ మౌనిక, ధర్మ తండాకు మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, గొల్లభామ తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ సంతోష్, గొల్లపల్లెకు సర్వేయర్ విద్యా శ్రీ, జీడిగడ్డ తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ శోభరాణి, జల్లికి విద్యుత్ ఏఈ జోగానంద్, జోజిపేట నారాయణ తండాకు ఏఈఓ స్మిత, కాల్ నాయక్ తండకు గిర్దావర్ స్వామి, కంది గడ్డ తండాకు ఏఈఓ సంపత్, ఖాదర్ పేటకు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్, కోనాపురంకు వెటర్నరీ వైద్యాధికారిని రాధిక, లింగగిరికి మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ మంగీలాల్, లింగాపురంకు ఏఈఓ వినయ్, పాపయ్య పేటకు మండల పరిషత్ సూపరిండెంట్ దయాకర్, పాత ముగ్ధుంపురంకు వ్యవసాయ అధికారి శశికాంత్, పత్తి నాయక్ తండాకు ఇరిగేషన్ ఏఈ సంతోష్, పుల్లయ్యబోడు తండాకు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, శంకరం తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అంజద్ ఖాన్, సూర్యాపేట తండాకు రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజు, తిమ్మరాయిని పహాడ్ కు మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, తోపనగడ్డ తండాకు ఏఈఓ రఘు, ఉప్పరపల్లికి ఎంపీడీవో భారతి, ఎల్లయ్య గూడెంకు పశువైద్యాధికారి శ్రావణ్ లను నియమించారు.

# కోదండరాంను అడ్డుకోవడం సరికాదు

## పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలిలో అడుగుపెట్టకుండా అడ్డుకుంటే తెలంగాణ ప్రజల విశ్వాసం శాశ్వతంగా కోల్పోతారని పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పాస్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం నియామకాన్ని అడ్డుకునే కుట్రలను వ్యతిరేకిస్తూ ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రదాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గవర్నర్ కోటా నామినేటెడ్ ఎమ్మెల్సీల భర్తీ మొదటి నుంచి వివాదాలకు దారితీయడానికి బీఆర్ఎస్ పార్టీ వైఖరి కారణమని కవులు, కళాకారులకు, సామాజిక కార్యకర్తలకు ఇవ్వాల్సిన ఎమ్మెల్సీలను దాసోజు శ్రావణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను పంపడం జరిగింది. కేటగిరి ప్రాధాన్యతలు ఆధారాలతో సరిపోలేదని గవర్నర్ డాక్టర్ సౌందరరాజన్ తమిళిసై నిర్మొహమాటంగా తిరస్కరించింది. అయితే నాటి సీఎం కేసీఆర్ రెండవసారి తిరిగి పంపకుండా జాప్యం చేసిన కారణంగా ఉద్యమ కారుడు దాసోజు, వెనుకబడిన సామాజిక వర్గం కుర్రాలకు అన్యాయం జరిగింది. ఇంతలో కాంగ్రెస్ ప్రభుత్వం నామినేషన్ ఉపసంహరించుకుంది. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యమనేత, సామాజిక కార్యకర్త ఆచార్య కోదండరాం, సీనియర్ జర్నలిస్టు మీర్ అమీర్ అలీఖాన్ ల పేర్లను మంత్రి మండలి ఆమోదంతో ప్రతిపాదించారు. గవర్నర్ వారి అర్హతలను పరిశీలించి ఆమోదించారు. సోమవారం జరగాల్సిన ప్రమాణస్వీకారం అనారోగ్య కారణలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ నెల 31కి ఉద్యేశపూర్వకంగా వాయిదా వేసినట్టు హైకోర్టు యథాతథ స్థితి ఆదేశాలను బట్టి అర్థం అవుతుంది. ఉద్యమ ద్రోహులు సమైక్యవాదులు ఎందరో పదవులను అనుభవించినప్పటికీ, ఒక ఉద్యమ నేతకు పదవిని అడ్డుకోవడం బీఆర్ఎస్ పార్టీకి తగదని విజ్ఞప్తి చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోకుండా కుళ్ళు, కుతంత్రాలు చేసి అపఖ్యాతి మూటకట్టుకోవద్దని,నాలుగు రోజులు ఆగితే న్యాయాన్యాయాల పోరులో ధర్మమే గెలుస్తుందని, దీనికి ఎవరిని నిందించాల్సిన పనిలేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వి.శివ నాగయ్య, డాక్టర్ జి శంకర్, పి.వెంకన్న, ఎస్ శివ కృష్ణ, ఎస్ సాయి ప్రమోద్, ఏ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** రైతులందరూ వివిధ పంటల దిగుబడి సాధించడం కోసం విష రసాయనాలు ప్రభావాలు అధికంగా వాడడం వలన పర్యావరణం కాలుష్యం అవుతుందని, పర్యావరణం కాపాడటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాయంపేట మండల ఏపీఓ అనిత అన్నారు, ఎంపీడీవో కార్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం అసోసియేట్ పీయూ మేనేజర్ అక్కల రమేష్ ఏర్పాటుచేసిన ఉపాధి హామీ పథకం గ్రామ క్షేత్ర సిబ్బందితో సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏపీవో అనిత పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ రసాయన పురుగు మందులు, ఎరువులు వాడడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా సరైనటువంటి దిగుబడి సాధించలేక ఆర్థికంగా నష్టపోయేటు పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పర్యావరణం కాపాడడంలో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని సూచించారు. అసోసియేట్ పి యు మేనేజర్ అక్కల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులందరూ వాణిజ్య పంటలతో పాటు అదనపు ఆదాయాన్ని సమకూర్చునేందుకు ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం నుంచి పండ్ల మొక్కలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పండ్ల మొక్కలను రైతులందరూ తమ తమ క్షేత్రాలలో నాటుకోవాలని సూచించారు. రైతులందరూ పండ్ల మొక్కలను సంరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు రామన్న, శ్రీధర్, మధు, ప్రశాంత్ .వివిధ గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణాభివృద్ధికి కృషి చేస్తాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. బుధవారం వైస్ చైర్మన్ జిను గా సురేందర్ రెడ్డి, కమిషనర్ సరస్వతి తో కలిసి బుధవారం 1,2,3,4 వార్డులలో ఆయా వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లతో వారి వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, మంచినీటి సమస్య పై వార్డులలో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పనులపై జవాన్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఒకటో వార్డులో సీసీ రోడ్లు వేయాల్సిన ప్రదేశాల పరిశీలన, రెండో వార్డులో అరుణోదయ కాలనీలో డ్యామేజ్ అయిన పైప్ లైన్ పనులను, అలాగే మూడు, నాలుగు వార్డులలో శానిటేషన్ పనులను పరివేక్షించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు ప్రతి వార్డులో ఫాగ్గింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీత రవి, పేర్ల యమునా, జంపా సునీత, జై సింగ్, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డు ఆఫీసర్లు కిరణ్, కనకరాజు, జవాన్లు వెంకన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, ములుగు :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు తమ ఓటహక్కును ఫిబ్రవరి 6 లోపు ఫారం 18 (ఆన్లైన్ / ఆఫ్ లైన్) ద్వారా లేదా మండల తహసిల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం తెలిపారు. నవంబర్ 1,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు ఇందుకు అర్హులన్నారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. జిల్లాలో గత ఎమ్మెల్సీ 2021 ఎన్నికల సందర్భంగా 10323 మంది పట్టభద్రులు నమోదు చేసుకొనగా, ప్రస్తుతం ఇప్పటి వరకు కేవలం 2500 వరకు మాత్రమే నమోదు చేసుకోవడం జరిగినదని, కాబట్టి ఫిబ్రవరి 6లోగా జిల్లాలోని పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్ట భద్రులైన ఉద్యోగులు, అధికారులు సిబ్బంది అందరూ సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, జిల్లా నాయకులు గాదం కుమార్, నాయకులు రాజ్ కుమార్, శ్రీనివాస్, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిత, పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తాడిత పీడిత వర్గాల ప్రజా గొంతుక గద్దర్ అని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గద్దర్ జయంతి వేడుకలను నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై పాటని పోరుబాటగా మలుచుకుని పోరాడిన పోరాట యోధుడు గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన పోరాటంలో గద్దర్ పాటకు ప్రముఖ స్థానం ఉందని అన్నారు. ప్రజా పోరాటంలో గద్దర్ ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. గద్దర్ జయంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ఎస్ పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, వెన్నె కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పొలపల్లి రామ్మూర్తి, సురాసి మహేష్, ఇజ్జగిరి భీమ్ రాజ్, మాలకుమ్మరి పరుశారాములు, యువజన నాయకులు మంద చంటి, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, బిసుపాక శివ, రిపిక రాజ్ కుమార్, మాధాసి వసంత్, మార్త రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామగిరి గ్రామంలో..



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు గద్దర్ 75వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు 4వ వార్డు సభ్యులు మాదరి ప్రశాంత్ అధ్యక్షతన జయంతి కార్యక్రమాన్ని గ్రామ అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించారు. గ్రామ ఎంపీటీసీ ఆదూరి శుభాషిణి కళాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి ప్రభాకర్ ముఖ్య అతిధుథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాలమహానాడు నాయకులు బూర్గుల మోష, గ్రామ పెద్దలు డోనికాని భిక్షపతి, మద్దెల రమేష్, కొమ్ము శ్రీనివాస్, ఎన్నమళ్ల గణేష్, నిమ్మల విజయ లక్ష్మి, చదల రవి, బొమ్మెర నవీన్, ముకేశ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సాయి కుమార్ పరామర్శ



**వరంగల్ వాయిస్, రేగొండ :** గోరి కొత్తపల్లి మండలం చిన్నకోడపాక గ్రామ ఎంపీటీసీ జూపాక రమేష్ కుటుంబాన్ని బీఆర్ఎస్ యువ నాయకుడు సాంబారి సాయికుమార్ పరామర్శించారు. ఎంపీటీసీ జూపాక రమేష్ తల్లి జూపాక రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సాంబారి సాయి కుమార్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంచనగిరి వీరేశం, గోరికొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రవిసాల తిరుపతి, నాయకులు తంగెళ్ల రవికుమార్, తడక ప్రదీప్, పిండి ప్రభాకర్, యువ నాయకులు లక్ష్మణ్, యుగంధర్, నవీన్, రాజు, కృష్ణ, పాల్గొన్నారు.



# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్'

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ మరోసారి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతుంది. అయితే ఈసారి థియేటర్‌లో కాదు నేరుగా ఓటీటీలో. భూమి ప్రధానపాత్రలో నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'భక్షక్' ఈ సినిమాకు పులకిత్ దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బాద్‌షా సొంత బ్యానర్ రెడ్ చిల్లీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై షారుక్‌ఖాన్, గౌరీఖాన్‌లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 9 నుంచి ప్రీమియర్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. వసతి గృహాల్లో ఉండే అనాథ అమ్మాయిలు అత్యాచారానికి గురవుతుండగా.. ఈ మాఫియాను అక్కడున్న ఒక లోకల్ రౌడీ నడిపిస్తుంటాడు. అయితే ఈ మాఫియాను బయటపెట్టే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ వైశాలి (భూమి) పాత్రలో ఇందులో కనిపించనుంది. ఇక బాలికలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వైశాలి ఎలా గుర్తించింది? ఆధారాలతో సహా వాటిని ఎలా బయటపెట్టింది. ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సవాళ్లు ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. పుల్కిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ మిశ్రా, ఆదిత్య శ్రీవాస్తవ, సాయి తమ్‌హంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## రొమాంటిక్ కామెడీ సీరిస్‌గా
# మిస్ పర్ఫెక్ట్



బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో లావణ్య త్రిపాఠీ హీరోయిన్ గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీ రోల్ చేసింది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ లో నేను రోహిత్ అనే క్యారెక్టర్‌లో అభిజిత్ నటిస్తున్నాడు. 'మిస్ పర్ఫెక్ట్' అనేది రొమాంటిక్ కామెడీ సిరీస్. ఏదైనా కథ విన్నప్పుడు నేను చేయగలనా, నాకు సెట్ అవుతుందా అనేది ఆలోచిస్తా. మనకు నచ్చినవి చేసి రిలీజ్ చేయడం ఈజీ. కానీ ఆడియెన్స్ కు నచ్చదు. వాళ్లు ఏదో చేసేస్తే చూసే ట్రెండ్ ఇప్పుడు లేదు. మనకు సెట్ అయ్యే మూవీ, క్యారెక్టర్ చేస్తేనే ఆదరిస్తున్నారు. బయటి వాళ్లకు నేను బాగా సెలెక్టివ్ అనుకున్నా సరే వచ్చిన అవకాశాలన్నీ ఒప్పుకోవడం లేదు. ఫిలింమేకర్స్ గా, యాక్టర్స్ గా మేము ముందు ఆ కథను పూర్తిగా నమ్మాలి. కన్విక్షన్ తో రూపొందించాలి. బ్యాడ్ కంటెంట్ ను ఆడియెన్స్ ఇష్టపడే పరిస్థితి ఇప్పుడు ఏమాత్రం లేదు. ఈ వెబ్ సిరీస్ మంచి రోమ్ కామ్, అయితే ఇందులో ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఒక అపార్ట్ మెంట్ లో కొన్ని క్యారెక్టర్స్ మధ్య జరుగుతుంది. క్యారెక్టర్స్ మధ్య నవ్వించే డైలాగ్స్ ఉంటాయి. ప్లెజంట్ గా ఎంటర్ టైనింగ్ గా ఎపిసోడ్స్ వెళ్తుంటాయి. లావణ్య త్రిపాఠీ నటన అంటే నాకు ఇష్టం. తను మంచి కోస్టార్. ఆమెతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉండేది. మా మధ్య చాలా ఫన్నీ సీన్స్ ఉంటాయి. ఈ సీన్స్ చేసే క్రమంలో మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం. నేను, తను దాదాపు ఒకే టైమ్ లో కెరీర్ స్టార్ట్ చేశాం. అయితే లావణ్య నాకంటే ఎక్కువ సినిమాల్లో నటించింది. నేను ఈ సిరీస్ చేయడం మా ఇంట్లో వాళ్లకు కూడా హ్యాపీనెస్ ఇచ్చింది. లావణ్య యాక్టింగ్ ను మా ఫ్యామిలీ మెంబర్స్ కూడా ఇష్టపడతారని అన్నాడు.





# జైహనుమాన్ పై అప్పుడే అంచనాలు

## రాముడిగా మహేశ్.. హనుమగా చిరు

సంక్రాంతి పర్వదినాన గుంటూరుకారం, నా సామిరంగ, సైంధవ్ వంటి మూడు పెద్ద చిత్రాలతో పోటీ పడుతూ థియేటర్లలోకి వచ్చిన హనుమాన్ ప్రపంచవ్యాప్తంగా ఎంతటి సంచలనం సృష్టించిందో, ఇంకా సృష్టిస్తుందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా వచ్చిన హనుమాన్ సినిమా అంచనాలకు మించి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలవడంతో దీనికి సీక్వెల్‌గా రానున్న జై హనుమాన్ పై ఓ రేంజ్ లో అంచనాలు పెరిగాయి. ఈ క్రమంలో ఈ సినిమాపై రోజుకో రకమైన వార్తలు వస్తు సినిమాపై వీపరీతమైన క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా 'రాముడికి హనుమంతుడిచ్చిన మాట ఏమిటి?' అన్న ఆసక్తికర పాయింట్ తో 'జై హనుమాన్'పై ఆసక్తి పెంచేసిన ప్రశాంత్ వర్మ.. ఆ సినిమాకు సంబంధించి ఒక్కో అంశం ఓ రేంజ్‌లో ప్లాన్ చేస్తూ అంచనాలు ఆకాశానికి పెంచేస్తున్నారు.దీంతో జై హునుమాన్ సినిమాలో హునుమంతుడిగా, శ్రీరాముడిగా ఎవరెవరు నటిస్తారో అంటూ, ఫలానా వారు నటిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. ఓ పెద్ద స్టార్ హీరోనే జై హనుమాన్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తారని చెబుతూ వస్తున్న ప్రశాంత్ వర్మ.. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టగా అది సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. ప్రశాంత్ వర్మ ఓ మీడియాతో మాట్లాడుతూ రాముడిగా మహేశ్ బాబు, ఆంజనేయుడిగా చిరంజీవిని నటింపజేయాలని ఉందంటూ చెప్పడంతో ఇప్పుడు ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది. ఆ జాబితాలో చిరంజీవి గారు కూడా ఉండొచ్చని..అన్నీ కుదిరితే చిరంజీవి గారే ఆ పాత్ర చేసే అవకాశం ఉండొచ్చని ఆయన స్పష్టం చేశారు. క్రమంలో ఇప్పటికే సోషల్ మీడియాలో చిరంజీవిని హనుమంతుడిగా, మహేశ్ బాబుని రాముడిగా ఊహిస్తూ రూపొందించిన చాలా ఫొటోలను, వీడియోలను, ఎడిట్స్ చాలా చూశామని, మేము కూడా వారి ఫొటోలను కొన్ని రూపాల్లో రీక్రియేట్ చేసి చూశామని మాకు మంచిగా అనిపించిందని తెలిపారు.




# ATMA (The Soul)

**Poet : Prof. Rama Chandramouli, Warangal**
**Translator: Prof. Durga Sasi Kiran Saripalli, GITAM, Bangalore**
**Reviewer: Dr. Lanka Siva Rama Prasad, Warangal**

**"A great age of Literature is a great age of Translations." (Ezra Pound)**

**ATMA (The Soul)** is an English translation by an upcoming translator of flair, Dr. Durga Sasi Kiran, the senior most faculty from Department of English, SHSS, Gandhi Institute of Technology and Management, (GITAM-B) Bangalore. It is evident that the poet and the translator have done their jobs exceedingly well in bringing out the duality of life and the role of Aatma in defining the ever changing life's nature.

With superannuation next year, Dr. Sasi Kiran aspires to be a professional translator to the writings of Prof. Raama Chandramouli. After reading many of his works for almost two years, she approached the writer over phone in 2021 seeking permission to translate his poems. She was asked to translate a few and her work was reviewed positively. After translating and publishing some of his poems, it was decided to translate selected poems from Raama Chandramouli's 15th Telugu poetry anthology book 'Aatma'. 35 poems were selected by the translator and in 2023 the Translation-anthology was published by Author Press, New Delhi. The original anthology, Aaatma (in Telugu) has 75 poems and reveals the two worlds that man has within and outside. Without marring the beauty of the original, an attempt is made to offer the experiences in translation.

Prof. Durga Sasi Kiran Saripalli hails from Kakinada and she did her PhD in Translational Studies. Her article "A Brief Survey of Translated Telugu Literature in English" has been included in Lecture Notes on Indian literature with University of Sussex, UK. She presented her papers in the area of translation in national and international seminars. Her translated stories and some other articles are published in reputed journals.

Prof. Raamaa Chandramouli is a senior most faculty in mechanical engineering, residing at Warangal, from Telangana state, India with a career spanning over six decades. Also, Prof. Mouli, the recipient of Telangana State highest Literary award Kaloji- 2020 Puraskaram, is an incisive, intrepid and compassionate poet, short story writer, novelist and literary critic.

Indian regional literature has been translated into English aiming at making its literary voice heard in the West and ultimately presenting India culturally and literally to the best. However, such a task is never easy, especially when minor literature, like Telugu, is translated into a dominant culture. The cultural exportation regularly takes place when the lesser-known culture intends to launch its literature and culture to dominant culture; translation then acts as an ambassador to the mainstream literary world. Furthermore, scholars of recent translation activity have begun to view translation as a meaningful social action and translation as a socially-regulated activity. For all practical purpose English has been the vehicle of communication and hence translation into English from regional language is indispensable practice which has begun to receive scholarly and critical attention in the world literature.

In human heart, fluttering with consciousness and inner consciousness, prevalent with conflict consciousness that offers an eternal consciousness as a metaphysical aspect is Aatma. Aatma has no form, no fold, no shape, no clear existence and no fixed space in body. It's only spotted by everyone as a presence, as an invisible sign received as an individual experience to be comprehended. There is some dynamic consciousness overviewed hidden within, governing us every minute. For example, when we start a silent-counting of a bundle of notes, we are aware of some component inside, calculating the bundle accurately. That awareness is 'Aatma.' That non physical abstract activity experienced by us as a peculiar, unstructured activity, comprehended beyond words, has been an occurrence of our unexpressed feelings. This is only a comprehended inside-soliloquy through micro observation i.e. either experience or related other responses are beyond expressions to elaborate. They remain as the best experience at a specific psychic state like smelling some sweet aroma in air. All these physical and non-physical occurrences, gradually not as a materialistic world but as some non physical hidden elements as a world within... that will be as Aatma, as an eternal invisible radiance, as a correcting factor with foresight, are realized within us as the 'other' world inspiring us. Aatma has the 'fire' element - that recognizes and warns against man's wrong actions, unethical activities, and sinful acts all times. The disliked or sinful activities for mind, for heart, and for soul are opposed by this inner soul saying 'this is wrong, this is an anti-social activity... you don't do any indecent activity...' and violently alerts and resists. That's how our ancestors said: 'Aatma is a fire... It will destroy you... and it will finally exhaust you.'

Likewise, every individual lives within the world and with a world within, simultaneously lives resists... dies in two worlds... borns again and again... like a phoenix, lives in a birth and death cycle. That's how, every individual has two worlds. One is the world within exclusively and the other is a no world where a role is played. Poetry, with unique variety, with unique alphabet, with unique expressions, sparkles human live experiences comprehended in 'self and no worlds'. This masked ignite, romantic ignite is Telugu anthology of 'AATMA'

**Atma nadi samyama punya tirtha; Satyodaka seelathata dayormihi**
**Tatrabhishekam kuru pandu putraha; Na varinaa suddhyati cha antartmah (Mahabharatam)**

(In the river of Aatma truth is the water, kindness is its waves; virtue is its banks; Go and purify yourself in this stream. no other waters can cleanse thy inner soul)

Aatma, interpreted as breath, or self or soul with subtle differences, is the fuel that runs the living vehicles. Jivaatma lives in all living beings and Paramaatma is the Super-Soul. Aatma is pure undifferentiated self-shining consciousness. Aatma is pure homogenous self-shining perception. With such pure breath if a poet begins the alchemy of making a poem, he finds a philosopher's stone or Shamir worm or a fine chisel of thought to carve a sculpture from the formless stone and poetry is born. That's what exactly done by Poet Rama Chandramouli, a well-known wizard of a poet and a prolific Telugu writer with fourteen anthologies of poetry out of which six were translated into English. He won countless awards for his poems, short stories and novels. Many of his writings were converted into visual media as short films and dramas. One always wonders at his prowess of holding the reed or pen as a magic wand for the last fifty-five years, churning out extraordinary works relentlessly. How come he acquire such a sceptre-pen garnished with golden nib? Certainly, Muses are partial to him! Does he carve for us besides the golden nib or chisel, the sculpted poems? And it's not certain that many a modern poet were given the gift of such a veracity and versatility this poet was endowed with! May be the fire god burnishes his letters, the sun gives glitter to them, the moon rearranges them into sentences, Goddess Saraswathi adds tune and it is sung by the poet-bard Rama Chandramouli.

**"...What does beauty mean?... a query;**
**that wipes out obligatorily at one point of time is beauty... the answer."** (A Hanging Moon in the sky) The storm of a pestilence shocked everyone's senses dividing the world into pre and post Covid eras.

"... when antiquated tears of sadness in human evolution is calculated;
the whole data is lethal-tornados." (After vassavasa, resuming a journey)

After a few unsleeping nights, the journey begins and when conscious-search about path is conceived, Atma, like a paper on fire, shows the path human becomes again an unsleeping night - Then into inner consciousness, like a bucket passes over, you slip.

**Beside …. on sandy land, a smoking sten-gun, a silent witness**
**And now rejuvenating life has to be done**
**'Atma' is now a red blood shoot. (Falling of a dry-leaf, Aatma) Puurnnamadah Puurnnamidam Puurnnasya Puurnnamaadaaya Puurnnamevavashissyate; Trust as a touchstone.. you have been invigilated.**
**Every minute .... every act is an ordeal. itself.**
(Every minute....every act is an ordeal)- In this time bound journey crossing some more cities and passing some more nights, looking at the half-
**On Varanasi's Ganges-shore... amid bells ringing, 'Ganga Aarti'... Jai Bharath maatha.. Jai Ganga maatha;**
**full rice bowls, looking: Being excited ... a line of kumkum on all foreheads... Deep red... in blood red.**
(Through whom...with who...when, how?)
...then the fear of some encroachment of the emptiness adjoined, till now unrecognized emptiness within us, as the deadly one - To be filled ... to be emptied, again filled... again emptied.... This is life - everything as an illusion, an illusion kind of reality,.. death ... is encompassing as a silent snow storm: Who is the rope... who is the spinning top? What is sorrow? Where's the sorrow-roots? So much life is finished.
Secret is meant to be known at any moment -
The train, running to the westwards; life, returning to the Eastwards...
Yet, a 'tomorrow as another day, definitely breaks for you.... Know it!

**(Continues in page 9.. )**

**Atmopameshu bhuteshu samam pasyati yassadaa Sukham va yadi va dukham sa yaati paramamga-teem**- (Mahabharatam)

Poet Rama Chandramouli in his elegant and subtle Telugu anthology brought out his inner anguish about the outside world's turmoil very well. His sensitive mind doesn't waver in bringing out the truth soaked in genuine tears.

**Niyatikrita niyama rahitam, hladaikamayi mananya paratantram Navarasa ruchiram nirmiti, madadhati kaver Jayati** (Kavya Prakasam)

Dr. Durga Sasi Kiran Saripalli is an able translator known in literary circles and a well-known academician. She took the huge task of translating a seasoned poet's poems into an alien language and executed it very well. Her translation style is simple, straightforward and succulent. Prof. Durga Sasi kiran Saripally could able to grasp the most essence of original poems to its true aroma and philosophy and brought true beauty of each poem with comprehensiveness in all of her translations here.

A few excerpts from this anthology-

**Inevitably, taking a turn,**
**at midnight, you are on this city high-way!**
**Don't be agitated bro.... you are not unaccompanied.**
**Haven't you been grasping these days,**
**to humans, sudden deaths are like sudden births.**
(YOU ARE NOT ALONE)

The butterfly that flies to the crater of a volcano, does not know about the abyssal depth of the sea -
Dialoguing with the sun, embracing the moon, though in all wounds, I can't be a Bonsai, grown in a city;
in a fresh air forest a shapeless wild tree I would be. Can anyone dictate a path to any butterfly or bird?

**The entire life is searching only.**
**Not knowing what is required... what is not required.**
**The sky is not reached. The sea depth is not known.**
**How nice it would be,**
**if this violent night sprinkle at least some sleep - (A LANGUOROUS NIGHT)**
**This is an ongoing eternal journey,**
**The entire life marching over and again to here...**

**For that matter, how can anyone be an enemy to another one? Ayyo, life as business, is taught by Wharton schools, Harwards. From ages, one by one oozing blood-droplets here, 'whose they are' is untold.**
(Night... Secretively.... Confidentially)

**Like a seedling germinates from a wasteland, from within soil, with humans and more humans, a village evolves. Like a seedling grows into a plant, into a sprawling tree, villages spread beyond boundaries and transform into cities - Like a fistful bird, swimming across the vast sky, inevitably returns to its nest;**
(A SEEDLING FROM A WASTELAND)

**Apoorvo bhati bharatyah kavyamrutaphale rasah**
**Charvane sarva samanye, swaduvit kevalam kavih.**
(Bhojarajiyam)

It's important to adopt a critical approach to translate any text. There are various methods to choose and place efforts to reach SLT to TLT. One may be familiar with tools of translation kit already or even an expert at using some of them. Despite the fact, one needs to follow three




critical dimensions to translate Raamaa Chandramouli, a Mechanical faculty by profession; the recipient of Telangana State's highest Literary award Kaloji-2020 Puraskaram, and an incisive, intrepid and compassionate literary legend. Firstly, the content knowledge dimension; is all about understanding text thoroughly to translate. Secondly, the pedagogical Knowledge dimension; which is all about understanding how translation (to its original) best occurs facilitating the meaningful outcomes. Thirdly, it's all about content and pedagogy combination dimension; which is crucial to understand the quality of translation.

Prof. Mouli has achieved worldwide fame through his creative writings, translations of his works and doctoral theses on his works and it's a privilege for me to render poems from his 'AATMA', a poetic anthology.

Somewhere in 2018, when the translator is happened to read his poems by chance, and Prof Durga was immediately drawn to his writings. Reading him is startling as most of the lines bring a smile to her face with her heart softened, mind composed and soul refreshed. Raama Chandramouli creates feelings in his target group as each element of his poem is designed to produce some effect in the heart, mind and soul. In her translation the whole poem is considered and treated as a single unit by her so that the translation can be relatively accurate. She has tried to the best of her capacity to use equivalents semantically, pragmatically and poetically close to the original. However, it's not a literal translation but an attempt to maintain naturalness. Any poem in 'Aatma' can be classified as one of the greatest Telugu poems and as a translator she has understood the responsibility involved in this task while translating the selected poems and executed well. While translating any work of Raama Chandramouli, the translator requires all patience on earth to bring the spirit of his text. The amount of labour demanded from her while translating selected poems of 'Aatma' is worth mentionable, in spite of the loss (if any) in the process of translation. To translate him, without marring the unusual style of Prof. Raamaa Chandramouli, the translator has constantly put a lot of effort into recreating the effect of his poems to the best of her capability.

Consider the lines:

"...how a human becomes either a monk or a bhikshu/to the arrival of nirvana,/a stream, flowing since ages, unfolds." in 'After Vassavasa, Resuming a Journey;

"...The butterfly that flies to the crater of a volcano,/ does not know about the abyssal depth of the sea" in 'Paths End at Some Point;'

"...to fall and rise, to rise and fall again is life- journey, as he/ echoes like a lesson, dad as a 'sea' is also comprehended" in 'Father, the Sun;'

"...like Varaha-deva safeguarded the Earth;/this country, held with his two hands, is offered to the next generation/ The reforms' architect... the silent yogi... the grand man; /our
Narasimha... this country's life giver;/ this country's renovator...the resilient Brahma of Telugu race." in 'The Visionary... The Architect;'

Prof Durga is highly grateful to the eminent original Telugu poet Prof. Raamaa Chandramouli for permitting her to translate his poems which are unique and regarded as in his signature-like typical style that has made him to secure several international and national awards. Prof Durga is really elated to be consented by the world-renowned translator, Dr. Lanka Shiva Rama Prasad, as an 'able translator' and 'executed very well the huge task of translating a complex poet's poems into English in a natural and luscious style.'

This anthology has its own highs and lows of a philosophical journey. It is like journeying to Manas Sarovar after crossing Rakshasthali lake and there at snow covered Darchen awaits Yama Dwar, the symbolic gate to the Nether World. Beyond that more than the physical body the Aatma or soul travels around Mount Kailas - Parikrama. For some that journey is reaching a tourist spot; others it is a travel beyond mundane sphere. This book has its shades with explicit self-knowledge under the triad of Time tree.

***

## About reviewer

Dr. Lanka Siva Rama Prasad is a cardiothoracic & vascular surgeon by vocation and author, poet and translator by avocation. He voluminously wrote about 207 books. Telugu and English are his handmaidens as he has written poetry, fiction, numerology, scientific fiction, a book of cartoons, a travelogue, dream analysis to name a few. His forays into myriad realms, spotlight his hunger for acquiring as well as spreading varied knowledge. Dr. Prasad's writings reflect his humane temperament and his spiritual leanings. His penmanship sways like a Lakshman jhoola (a bridge) between past and present. A knowledge of anthropology, occult sciences, psychology along with his training in multimedia technology, computer animations and television production reflects in the vast canvas of his poetry.



**Dr.Lanka shivarama prasad**

"May be the fire god burnishes his letters, the sun gives glitter to them, the moon rearranges them into sentences, Goddess Saraswathi adds tune and it is sung by the poet-



**Prof. Raamaa chandramouli**

"Prof. Durga Sasi kiran Saripally could able to grasp the most essence of my poems to its true aroma and philosophy and brought true beauty of each poem with comprehensiveness in all of her translations here." I consent here that Prof. Durga is authorised to translate my works into English as per her wish and to publish them through any of the publishers: print/electronic/print & electronic now and in future years."

After keenly assessing the quality of translatation of Prof. Durga sasi kiran Prof.Raamaa chandramouli has assigned a challenging task of translating his magnum opus novel' KAALANAALIKA'into English which won the most prestigious award KALOJI PURASKAARAM- 2020' of Telangana State.



**Prof.Durga Sasi kiran**

"In my translation the whole poem is considered and treated as a single unit so that the translation can be relatively accurate. I have tried to the best of my capacity to use

# నో స్నాక్స్..



## స్పెషల్ క్లాస్ స్టూడెంట్స్‌కు అందని అల్పాహారం
## నీరసిస్తున్న విద్యార్థులు
## దాతల సహాయం కోసం ఎదురుచూపులు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఈ ఏడాది మార్చి 18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. స్కూల్ స్టడీ అవర్స్ కంటే మరో రెండు గంటలు శ్రమిస్తూ విద్యార్థులను టెన్త్ క్లాస్ పరీక్షల నుంచి గట్టెకించేందుకు టీచర్లు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ నెల మొదటి వారం నుంచి ఉదయం, సాయంత్రం ఒక్కో గంట చొప్పున అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రృతేక తరగతులు మార్చి 16 వరకు కొనసాగనున్నాయి. అదనపు తరగతుల్లో ఒక్కో సెక్షన్ లో ఒక సబ్జెక్టుపై పూర్తిస్థాయి దృష్టి కేంద్రీకరించి విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేస్తున్నారు. అంతేకాకుండా జనవరి 29 నుంచి ఫిబ్రవరి 5 వరకు, తిరిగి ఫిబ్రవరి 15 నుంచి 22 వరకు స్పెషల్ టెస్ట్ ప్రాక్టీస్ పేపర్ పేరిట పరీక్షలు నిర్వహించనున్నారు.

### అందని అల్పాహారం..

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరుగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం అదనపు తరగతుల సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందించింది. జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆ దిశగా చొరవ చూపారు. సాయంత్రం వేళ తరగతి గదుల్లో ఆకలితో ఇబ్బంది పడకుండా స్కూల్ లోనే విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించారు. ప్రత్యేక మెనూను రూపొందించి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకే ఈ బాధ్యతలను అప్పగించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పత్యేక తరగతులు నిర్వహించినప్పటికీ సాయంత్రం సమయంలో విద్యార్థులు నీరసించకుండా అల్పాహారం అందించేవారు.

### ఎస్ఎంసీ ఖాతాల్లో నిధుల జమ..

గత ఏడాది పదో తరగతి విద్యార్థుల అల్పాహారానికి ఒక్కొక్కరికి రూ.15 చొప్పున నిధులు కేటాయించి ఖర్చు చేశారు. ఈ నిధులను ఎస్ఎంసీ ఖాతాల్లో జమ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బాధ్యతలను అప్పగించి ప్రభుత్వం ప్రకటించినా మెనూ ప్రకారం స్నాక్స్ ఇచ్చారు. అరటి పండ్లు, పల్లీ పట్టీలు, అటుకులు, బిస్కెట్లు, రాగిజావా, గుడాలు, మినప లడ్డూలు వంటివి అందించారు. దీంతో విద్యార్థులు ఎక్కువ సమయం కూర్చోవడం ద్వారా కండ్లు తిరిగి నీరసించి పడిపోయే సందర్భాలనుంచి అదిగమించారు. తక్షణం శక్తినిచ్చే అల్పాహారం విద్యార్థులకు ఎంతగానే ఉపయోగపడింది.

### ఈ ఎడాది నో రెస్పాన్స్..

పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా ఈ ఏడాది ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో అదనంగా స్టడీ అవర్స్ సైతం కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరింత ఎక్కువగా సమయం పాఠశాలల్లోనే ఉండాల్సి వస్తోంది. పేదలైన ఈ విద్యార్థులు అల్పాహారం కోసం సొంత ఖర్చు చేసే పరిస్థితి ఉండకపోవడంతో దాతలు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి విద్యార్థులు ఆకలి తీర్చాలని కోరుతున్నారు.

### చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు..:



**– బోందిలి వెంకన్న, టీచర్, కురవి హైస్కూల్**

కురవి జిల్లా పరిషత్ లోని 54 మంది పదో తరగతి విద్యార్థులు అభ్యసన సామాన్య సమయాన్ని నిర్వహిస్తున్నాం. ఉదయం, సాయంత్రం అదనంగా విద్యార్థులకు బోధిస్తున్నాం. విద్యార్థులకు అల్పాహారం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే ఎక్కవ. విద్యార్థులకు అల్పాహారం లేకపోవడంతో నీరసించి చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు.

### స్నాక్స్ అందించండి..: శ్రావణి, స్టూడెంట్



10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్‌లో స్నాక్స్ అందించాడానికి ప్రభుత్వం, దాతలు ముందుకు రావాలి. దీంతో విద్యార్థులకు మరింత ప్రయోజనకరం చేకూరుతుంది. ప్రత్యేక తరగతుల నిర్వహణ తర్వాత ఇంటికి వెళ్లే సరికి దూరప్రాంత విద్యార్థులకు రాత్రి 7 గంటలు అవుతుంది. మధ్యాహ్నం లంచ్ తర్వాత విద్యార్థి అంత సమయం వరకు ఏమీ తినకుండా ఉండడంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరుతున్నాం.

# ఆక్రమణల తొలగింపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆక్రమ నిర్మాణాలను బల్దియా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలోని బెస్తం చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఇరిగేషన్ అధికారులు సూచించిన అనధికార కాంపౌండ్ బేస్‌మెంట్ తొలగించినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రకటించారు. అదేవిధంగా వరంగల్ జేపీఎన్ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై ఆక్రమంగా నిర్మించిన కట్టడాలను బల్దియా టౌన్ ప్లానింగ్, డీఆర్ ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా కూల్చివేశారు. ఈ కార్యక్రమం టౌన్ ప్లానింగ్, డీఆర్ ఎఫ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మండిబజార్‌లో అడ్డగింత..

నగరంలోని మండిబజార్ నుంచి హెడ్ పోస్టాఫీస్ వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు బల్దియా అధికారులు సిద్ధపడగా స్థానికులు అడ్డగించారు. రాజకీయంగా ఒత్తిళ్లు రావడంతో వారు వెనుదిరిగారు. అయితే మండిబజార్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఓ మంత్రి ఒత్తిడి మేరకే వాటిని తొలగించలేదన్న ప్రచారం సాగుతోంది.



# పెండింగ్ చలాన్ల గడువు పెంపు

**వరంగల్ వాయిస్, క్రైం :** పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విధించిన గడువు బుధవారంతో ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. డిసెంబర్ 25 వరకు ఉన్న చలాన్లపై మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించారు. బైక్, ఆటోలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం, ఇతర వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.

# జర్నలిస్టులకు ఇబ్బందులుండవ్

## వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్ వాయిస్, క్రైం :** విధి నిర్వహణలో ఉండే వర్కింగ్ జర్నలిస్టులకు పోలీస్ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హామీ ఇచ్చారు. హైదరాబాద్, బెంగళూర్, మైసూర్ లాంటి నగరాలతో సమానంగా గ్రేటర్ వరంగల్ నగరం అభివృద్ధి చెందాలంటే జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మీటింగ్ హాల్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యులకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ ఎంతో చరిత్ర గలిగిన వరంగల్ గడ్డపైన పనిచేస్తున్నందుకు గొప్పగా ఉందన్నారు. వరంగల్ నగరంలో పనిచేసిన అధికారులకు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. పోలీస్ శాఖ నుంచి జర్నలిస్టులకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులకు ట్రాఫిక్ ఆంక్షలతో కలిగే ఇబ్బందులను తొలిగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు వార్తా సేకరణలో ఇతరులను వ్యక్తిగతంగా చూడకుండా విషయపరంగా దృష్టి సారించాలన్నారు. సమస్యలను వెలికితీయడంతోపాటు, పరిష్కార మార్గాలను కూడా జర్నలిస్టులు తెలియజేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝూ సూచించారు.

### అత్యాధునిక ఐడీ కార్డులు..

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులకు అత్యాధునిక సాంకేతిక సహకారంతో రూపొందించిన ఐడీ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. డూప్లికేట్ చేయడానికి వీలులేకుండా సభ్యుల ప్రాథమిక సమాచారం తెలియజేసే కార్డులు ఇస్తున్నామన్నారు. అర్హులైన సభ్యుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కొందరు పనిగట్టుకుని బురద జల్లే విధంగా చేసే ఆరోపణలను సభ్యులు పట్టించుకోవద్దన్నారు. సీనియర్ జర్నలిస్టులు కృష్ణారెడ్డి, బీఆర్ లెనిన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఐడీ కార్డులు



అందజేయడంతోపాటు ఇతర హామీలను కూడా త్వరలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ అధ్యక్షుడు తోట సుధాకర్, వరంగల్ అధ్యక్షుడు మట్టా దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే (143) వరంగల్ అధ్యక్షుడు మెండు రవీందర్, టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకుడు నూటంకి ప్రభాకర్, సీనియర్ జర్నలిస్టులు పెండెం వేణుమాధవ్, వేముల సదానందం, గునిశెట్టి విజయ్‌భాస్కర్, ప్రెస్ క్లబ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్లు గోకారపు శ్యామ్, బొడిగె శ్రీను, దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సంపెట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్దన్, ఈసీ మెంబర్లు నయీంపాష, వేణుగోపాల్, దిలిప్ కుమార్, సంజీవ్, భరత్, విజయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com